# నాకు తోడు కావాలి!!

* రచయిత్రి : కుమారి ఎ. వెంకటరత్నం *



మంచు ఎక్కువగా కురుస్తున్నది. చలిగాలులు ఎక్కువగా వీస్తున్నాయి. పొగమంచుతో ఇళ్లు కప్పబడిపోయేయి. వృద్ధులు చలిబాధకు తాళలేక అక్కడక్కడ చలిమంటలు వేసుకొని చలిబాధను తీర్చుకుంటున్నారు. నాకు ఏమీ తోచక తలుపులుతీసి బయటకు వచ్చేను. చలి శరీరాన్ని సూదులుపెట్టి పొడిచినట్టు ఎక్కువగా మంచు కురిసింది. భుజంమీద వున్న మఫ్లర్ నిండుగా చెవులమీంచి కప్పుకున్నాను. అయినా చలి నన్ను అక్కడ నిలవనీయ్యలేదు. లోపలికి వెళ్ళి కిటికీ తలుపులు మూద్దామని వెళ్ళేను.

ఎదురుగా పొగమంచుతో కప్పబడిన ఇళ్ళు కనుచూపు మేరదాకా కనబడటం లేదు. ఆ రోజు ఆకాశంమీద తారలు మిణుకు మిణుకు మంటూ మిణుగుడు పురుగుల్లా మెరుస్తున్నాయి. జాబిలి దోబూచులాడుతున్నట్లు ఉండుండియే చాటునుంచి తొంగి చూస్తున్నాడు. ఆ ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ అలా ఎంతసేపు నించున్న తనివి తీరటం లేదు. ఎంతసేపు నించున్నానో నాకే తెలీదు. అప్పటికి గడియారం 8 గం॥ కొట్టింది. గంట వినపడగానే టైమ్ చూచుకొని బెడ్ మీద మేను వాల్చుదామని వెనుదిరిగేను.

అంతలో ప్రక్కవీదిలోంచి ఏడుపు వినిపించింది. అది నిజంగా లత ఏడుపే పాపం లత ఎందుకు ఏడుస్తున్నదో అని అనుకొని వెళదామని తలుపు తీసేను. కానీ ఎందుకో నా మనస్సు ఒప్పుకోనియ్యలేదు. నిరుత్సాహంతో వెనుదిరిగి బెడ్ మీద వాలేను. నిద్రాదేవత నన్ను చేరుకోలేదు. ఆ ఏడుపు ఇంకా నాచెవులకు వినిపిస్తున్నది. లత ఏడుపు వినగానే గతం కళ్ళముందు సినిమా రీలుగా తిరిగింది.

* * * *

అబ్బబ్బ ఎన్నివీదులు తిరిగినా ఎక్కడా ఇల్లు దొరకటంలేదు. ఈ ఇళ్ళకోసం తిరిగి తిరిగి నా చెప్పులు అరిగిపోయేటట్లు ఉన్నాయి. ఎక్కడికి వెళ్ళినా ఎనభై రూపాయలకు తక్కువ ఏదీలేదు. ఇంటి అద్దె ఎనభై అయితే ఇక మిగిలింది ఏంటి వచ్చే జీతం తక్కువ. ఇళ్ళ అద్దెలు పాపం పెరిగినట్లు పెరిగిపోతున్నాయి. ఎక్కడికి వెళ్ళినా పెళ్ళి అయిందా అని అడుగుతారు. పాడుప్రపంచం అద్దెలు పెంచటమేకాక అనుమానపు మనుష్యులు కూడా వున్నారు. అని నాలో నేను గొణుక్కుంటూ ఆఫీసు చేరుకున్నాను. విసుగు అనిపించింది. ఆ సమయంలో నాకు తోడుకావాలని నామనస్సు ఘోషించింది. ఆ అదృష్టం లేనందుకు లోలోన బాధపడుతూ నాసీటులో కూర్చొని ఊపిరిపీల్చి పనిలో నిమగ్నమయ్యేను. పని చెయ్య బుద్ధికాలేదు, నా ఆలోచన అంతా ఇంటిగురించే వేదించింది. ఇంతలో మా ఆఫీసరు రాకతో నా ఆలోచనలకు బ్రేక్ వేసేను. పనంతా పూర్తిచేసేసరికి 5 గం॥ అయింది. ఆఫీసునుంచి ఇంటికి బయలుదేరేను. కాఫీ సేవించి మళ్లీ చాంద్రీయనీ వ్రతానికి బయలుదేరినట్లు ఇళ్లకోసం అన్వేషనకు దారితీసేను.

ఈ రోజు రెండుమూడు ఇళ్ళు చూసేను. అవి ఒక్కొక్కటీ డెబ్బయి రూ॥ తక్కువ లేదు. నిరుత్సాహంతో తిరుగుముఖం పట్టేను. దారిలో వస్తుండగా ఒక పెద్ద ఇంటిముందర (Tolet) అన్న బోర్డు ఉండటం చూసి భగవంతుడా ఇదయినా తక్కువ అద్దెకు దొరికేట్లు చూడు తండ్రీ అంటూ మనస్సులో భగవంతుడికి జోహారులు అర్పించుకుంటూ ఇంటిగుమ్మం ఎక్కేను.

మూడేళ్ళపాప అరుగుమీద ఆడుకుంటున్నది. పాపను చూడగానే ముద్దేసింది. ఎందుకో నాకు పాపమీద అభిమానం ఏర్పడింది ముద్దులొలికే ఆ గులాబి రంగుచెక్కిళ్లు, చిగురుటాకుల్లా చేతులు చెక్కిలమీద సొట్టలు. బొద్దుగా ముద్దుగా వున్న పాపను ఎత్తుకున్నాను. పాపకి కొత్తవాళ్లు అన్న అభిప్రాయం కూడా లేకుండా నవ్వుతూ కేరింతలు కొడుతున్నది. ఆ చిన్నారి పాపను చూడగానే కొండంత బలంవచ్చినట్లు అనిపించి ఇన్నాళ్ళకు నాకు తోడు లభించినందుకు మనస్సులోనే మురిసిపోయేను.

ఇంతలో అతా......అతా......అంటూ వస్తున్న తని చూసి-

ఏమండీ! సుధాకర్ మీ ఇల్లా ఇది. అరే ఇంతవరకూ తెలిదే! ఈ పాప మీపాపా?

అవునండీ! అని పాపకోసం చేతులు చాపేడతను పాపను అతనికి ఇస్తూ ఏమండీ! ఇల్లు అద్దెకు ఇస్తున్నారని తెలిసింది. ఎంతకిస్తారు.

అరే లోపలికి రండి, వసంతా! నిల్చొనే మాట్లాడుతున్నారు. మా మిసెస్‌ను పంపుతాను, ఆవిడతో అన్ని కండిషన్లు చేయండి అని లతను తీసుకొని లోపలకు వెళ్ళబోతున్న సుధాకర్ విజయను చూసి ఆగిపోయి, విజయా ఆఫీసులో టైపిస్టుగా పనిచేస్తున్నారు. పేరు వసంత. ఇల్లు అద్దెకు కావాలిట అని పరిచయం చేసేడు.

నాకు ఆవిడను చూడగానే ఎంతో ఆనందం కలిగింది. భగవంతుని కృపవలన ఈ ఇల్లు తక్కువ అద్దెకు దొరుకుతే ఎంతో అదృష్టవంతురాల నవుతాను నాకు కావలసింది కూడా లభిస్తుందన్న ఆశాబీజం నాలో మొలకెత్తింది. ఎన్నో యుగయుగాలబంధమో అనిపించింది. ఆవిడను చూడగానే వేమన చెప్పినట్లు 'మేడి పండు చూడు మేలిమై ఉండు పొట్టవిచ్చి చూడు పురుగులుండు' అన్న ఉదాహరణగా ఆమె మనస్సు ఎటువంటిదో నాకు అర్థమవక పోయినా నాకు మాత్రం ఆవిడమీద గాఢంగా ప్రేమ ఏర్పడింది. అలా విజయను చూస్తూ వుండిపోయి నా కర్తవ్యం నేను మరిచేను.

ఏమండీ! మీకు ఎంతలో కావాలి!

మాటలు వినపడగానే తేరుకొని ఆ...ఎంత తక్కువలో ఇవ్వగలిగితే అంతమంచిదని అనుకొంటున్నాను. నాకు ఎవ్వరూ లేరు, నాజీతం 150 రూ. ఏవేవో ఆత్మీయులతో చెప్పుతున్నట్లు చెప్పుకుపోయేను. నామాటలు మధ్యలో ఆపుతూ సరే లెండి మా వెనక వాటా ముప్పయి రూ. లకు ఇస్తాం. అన్నివిధాలా నచ్చితే రేపే వచ్చిదిగండి అని నేను దిగబోయే రూమ్ వేపుకు తీసుకు వెళ్ళేరు. ఎంతో అందంగా వుంది. అన్ని విధాలా అందుబాటులో వుంది.

సరే వస్తానండీ! రేపు తప్పకుండా ఉదయాన్నే వచ్చి దిగుతాను. ఇదిగోటండీ ఎడ్వాంసు అని పరుసులోంచి 30 రూ. తీసి ఇచ్చేను. మరేది పర్వాలేదు లెండీ రేపే ఇద్దరుగాని అని నన్ను ఆపుచేయించింది. ఆవిడ అథరాభిమానాలకు మనస్సులో కృతజ్ఞతలు చెప్పి ఇంటిముఖం పట్టేను.

*   *   *   *

రేపు అనుకున్న రోజు నేడు రానేవచ్చింది. ఉన్న సామానుతో కొత్త ఇంటికి వచ్చేను. ఇంట్లో దిగగానే ఏమండ వసంతా అంటూ లోపలికి వచ్చింది విజయ.

అదేమిటండీ మీకన్న చాల చిన్నదాన్ని నన్ను వసంతా అని పిలిస్తే చాలు. అలానన్ను మీరు పిలిస్తే నాకు ఎంతో ఆనందంగా వుంటుంది. మిమ్మల్ని నేను అక్కయ్యా అని పిలుస్తాను. మీకేం అభ్యంతరం లేదు కదా! విజయ చిరునవ్వు నవ్వుతూ కూర్చొంది. మాటలకు మాటలు కలుపుతూ నాపని పూర్తి అయిందాకా నాతోనే మాట్లాడుతూ కూర్చుండి పోయింది.

అబ్బ వసంతా! ఇంత చిన్నగది అయినా ఎంత చక్కగా సద్దుకున్నావ్. అది మొదలు నన్ను ఆవిడ వసంతా! అని, నేను అక్కా అని పిలుచుకునే వాళ్ళం. రోజంతటిలో మూడొంతులు లత నాదగ్గరే వుండేది. అక్కయ్య పని పూర్తిచేసుకొని వచ్చేసరికి లతకు టాయిలెట్ చేసి నిద్రపుచ్చేదాన్ని. అదే లతకు వాళ్ళ అమ్మ దగ్గరకన్న నాదగ్గరే చనువు ఎక్కువయింది.

సుధాకర్ కూడా సరదాగా మాట్లాడేవాడు. ఒక్కొ

మా హృదయపూర్వకమైన దీపావళి అభినందనలు :




మీ నగలకు అతి ప్రకాశ మిచ్చునది!!

విజయలక్ష్మి వజ్రములు

అన్ని రంగులలోనూ దొరకును.

చక్రసాన, పట్టి, రోస్ కమలములు

మా ప్రత్యేకత,

క్కమారు అతను మాట్లాడుతున్నప్పుడు విజయముఖంలో రంగులు మారినట్లు కనిపించేవి, కానీ నేను అది ఏమీ పట్టించుకొనే దాన్ని కాదు.

* * * *

సాయంత్రం 5 గం. అయింది. విజయ టాయిలెట్ అయి లతను ఎత్తుకొని వరండాలో పచార్లు చేస్తున్నది.

వసంత లోపలికివస్తూ లతను ముద్దాలాడుతూ అక్కా! ఎక్కడకో బయలుదేరినట్లున్నావు.

అవును వసంతా ఇవేళ 'మనోరమా' దియేటర్‌లో మంచి హిందీ పిక్చరు ఆడుతున్నది వెళదాం వస్తావా. మీ బావకూడా వస్తానని చెప్పేరు. ఆయన ఇప్పటివరకూ రాలేదు. పోనీ వసంతా, లతను నాకిచ్చి నువ్వుతొందరగా తయారయిరా టైముకూడా అవుతున్నది.

విజయ మనస్సులో బాధపడుతుందేమో నని తను బాధపడుతూ క్షమించక్కా ఈ రోజు నాకు చాల అర్జెంటు వర్కు ఇచ్చేరు. అవన్నీ పూర్తిచేసి రేపు వాళ్లకి ఇయ్యాలి తడబడుతూ సమాధానం చెప్పింది.

భర్తకోసం ఎదురుచూసి వసంత రానందుకు మనస్సులో కోపగించుకుంటూ వెళ్తొస్తాను వసంతా జాగ్రత్త అంటూ గబగబ అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయింది.

వసంత ఎంతగానో నొచ్చుకుంటూ విజయ మనస్సు బాధ పెట్టినందుకు ఫీలవుతూ అర్జెంటు పనిచెయ్యాలన్న విషయమే మరచి ఆలోచిస్తూ కూర్చుంది.

గేటుతలుపు చప్పుడు విని వసంత తలపైకెత్తి చూసింది. సుధాకర్ వస్తూనే వసంతా! మీ అక్క సినిమాకి వెళ్ళిందా! లేక నేను రాలేదని అలిగి కూర్చుందీ అని నవ్వుకుంటూ లోపలికి వచ్చేడు.

వెళ్ళిందండీ! మీరు రావటం ఆలస్యమయింతని చిరాకుపడింది. లాభంలేక నన్ను రమ్మనమని అడిగింది. నాకు కూడా అర్జెంటు పనులుండటం చేత వెళ్లలేకపోయాను.

సుధాకర్ డ్రెస్ ఛేంజి చేసుకొని వరండా సోఫాలో కూర్చొని పేపరు చదవటం ప్రారంభించేడు.

వసంత తన పని అంతా ముగించేసరికి 9 గం॥ అయింది. తనికి యింకా నిద్ర రానందుకు,తనకు తోడుగా లత రానందుకు తలచుకొంటూ ఒంటరిగా కూర్చుంది.

విజయభర్త మాటలు కలుపుతూ వసంతా! పేకాట ఆడుదామా!

సరేనని వసంత లోపలికి వెళ్ళి పేక తెచ్చి ఆడమొదలుపెట్టేరు. ఆట ఆడుతున్నదే కాని తన మనస్సు ఆలోచనలో పడింది.

మొదట్లో అతనితో మాట్లాడటమంటే ఎందుకో భయమనిపించింది. అందరికి అనుమానానికి కారణం ఏర్పడుతుందని మాట్లాడేది కాదు. అయినా విజయ ఒప్పుకొనేది కాదు. ముగ్గురూ కలసి రోజూ చదరంగం పేక మొ॥ ఆటలు ఆడుకొనేవారు. అదే రాను రాను అతనితో మాట్లాడటం అలవాటు అయింది. ఒక్కొక్కసారి సుధాకర్ వసంతకలసి విజయను ఓడించే వాళ్లు. అప్పుడు ఆమె ముఖం మాడిపోయేది.

ఆ రోజుకూడా అలానే పేక ఆడటం మొదలుపెట్టింది. ఆట మంచి దారిలో పడింది. విజయ రావటం గమనించలేదు. మధ్యలో చలోక్తులు వేసుకుంటూ నవ్వుకుంటున్నారు. లత నాన్న అంటూ దగ్గరకు వచ్చేదాకా విజయ వచ్చిందన్న సంగతి గ్రహించలేదు. లతను పక్కన కూర్చొబెట్టి ఆట ఆడుతున్నారు. సుధాకర్ మధ్యలో విజయ వస్తున్నదేమోనని చూసేవాడు. విజయ రాలేదు. నాకెందుకో భయం వేసింది, మనస్సులో భయపడుతూ ఈ పాటికి ఆట ఆపుచేద్దామండి! ఇప్పటికే 11 గం॥ దాటింది అన్నాను నెమ్మదిగా.

అదేం కుదరదు వసంతా! నువ్వు ఓడిపోతావని భయపడి మానేస్తున్నావు అని నవ్వేడు.

విజయ ముఖం సీరియస్‌గా పెట్టిలతా...రా. 11 గం. అవుతున్నది. పడుకుందిగాని రా అనిలతను తీసుకొని వెళ్ళిపోయింది,

WISH YOU HAPPY DEEPAVALI

SOLVE YOUR WATER PROBLEM

With

'SSF' DOMESTIC PUMPSETS



Specialists in Producing
Single phase monoblocs,
Single phase Motors,
Jet pumpsets.

*Manufacturers :*

SREE SRINIVASA FOUNDRY

Ammankulam Road,
P. N. Palayam, COIMBATORE-18.
Phone : 31701

సుధాకర్ నా ముఖం చూస్తూ వసంతా ఇక ఆట ఆపేద్దాం అని లేచి వెళ్ళిపోయేడు.

రోజూ లత నా దగ్గర పడుకొనేది. ఈ రోజు ఇలా ఎందుకు జరిగిందో అర్థం కాలేదు. నా గదిలోకి వెళ్ళి తలుపులు మూసి మేను వాల్చేను. నిద్రపట్టలేదు.

అమ్మా! పిన్ని దగ్గరకు వెళతాను అంటూ లత ఏడుపు మొదలు పెట్టింది.

లతా! ఈ రోజునుంచి పిన్ని దగ్గరకు వెళ్ళొద్దు తెలుసా. విజయా! దాన్ని ఎందుకు ఏడిపిస్తావు రోజూ అలవాటయిన పని కాదండీ చిన్నపిల్లలు ఊరుకుంటారా. అయినా ఇప్పుడేం జరిగిందని దాన్ని అంతగా పెడుతున్నావు.

అవును లెండి! మీరందరు ఒకటే నేనేగా ఘిమ్మల్ని బాధపెడుతున్నాను. నాతో సినిమాకి రావటం అంటే మీకు ఆఫీసు పనులుంటాయి. కానీ రాత్రి 12 గం॥ వరకు పేకాట ఆడటానికి పనులుండవు. అయినా ఇల్లు అద్దెకి ఇస్తున్నప్పుడే అన్ని సంగతులు కనుక్కుంటారు. నా తెలివితక్కువ పనికి నేనే బాగా దెబ్బతింటున్నాను. అందుకే వసంతకు ఈ వూళ్లో ఎక్కడా ఇల్లు దొరకలేదు. మీదు మిక్కిలి ఇంకా తనకి పెళ్ళికాలేదని అన్నారని వాళ్ళమీద నిందలు వేసింది. ఆవిడ నడతలుబట్టి అందరికీ అనుమానాలు ఏర్పడ్డాయి. ఏంతమంది సంసారాలు నాశనం చేసిందో.

విజయా! గట్టిగా అరుస్తూ చెంప చెళ్ళుమన్న శబ్దం వినిపించింది. వసంతను ఎందుకు అలా ఆడిపోస్తావు. ఆమె చేసిన తప్పేమిటి మీ ఆడవాళ్ళకున్న జెలసీ అంతా నీద్వారా చూపుతున్నావు. ఆమె చాలమంచి మనిషి. పాపం నిన్ను కష్టపెట్టేనని నీతో సినిమాకి వెళ్ళటం అవలేదని ఎంతగానో బాధపడింది. ఒంటరిగావున్న ఆడవాళ్ళను చూస్తే నీకు ఎందుకు అనుమానం, ఈ మాత్రం దానికి ఎందుకు ఆ రోజు సానుభూతి వాక్యాలు చెబుతూ వసంతను ఆకాశంమీదకు ఎత్తినట్లు మాటలు చెప్పి ఆమెకు ఆశ్రయం ఇచ్చింది అందుకేనా!

విజయా! అందుకే పాపం అరుణ కూడా ఈ ఇంట్లో వున్నప్పుడు ఎప్పుడూ భయపడుతూనే వుండేది. చివరికి అరుణమీద కూడా నిందలువేసి నిలువ నీడలేకుండా చేసేవు. ఇప్పుడు వసంతకు కూడా అగతే పట్టినట్లు కనబడుతున్నది. ఆమెకు తెలిస్తే ఎంత బాధపడుతుంది' తనకు ఎవ్వరూ లేకపోయినా ఆమెకు మనం ఎంతగానో ఋణపడినట్లు పొంగిపోతూ మనలో ఒకరిగా తిరిగి మనతో సరదాగా ఉంటుంటే ఎందుకింత అనుమానం కలిగింది చెప్పు విజయా! చెప్పు అని బతిమలాడేడు సుధాకర్.

పాపం వసంత ఏమీ ఎరగదు. పిల్లి కళ్లుమూసుకొని పాలుత్రాగుతూ జగం అంతా గుడ్డిది అనుకుందిట' అలాగే వసంత ఆడుతున్న నాటకం వీరికి తెలియకపోతే సరి! నా నోరు నొక్కేరుకానీ లోకం నోరు మూయలేరు కదా! ఆమెలో దాగిన అనుమానపు పొరలు అధికం అవటం మూలాన ఆమె మీద లేనిపోని మాటలు కన్పించింది. ఏది ఏమయినా సరే రేపు ఉదయం ఈ ఇల్లు ఖాళీ చెయ్యవలసిందే. ఇక నెప్పుడూ ఒంటరిగా ఉన్న ఆడపిల్లలకు ఇల్లు అద్దెకిచ్చి నా సంసారంలో నిప్పులు పోసుకో కూడదు అని చెక్కుతూ, బెక్కుతూ అన్న మాటలు మధ్యలో ఆపింది.

ఆ రోజు నిద్రపట్టలేదు. వాళ్ళ సంభాషణ విన్నంతసేపు నా వొంటిమీద తేళ్లు, జెర్రెలు పాకినట్లు అనిపించి ఎక్కడ కయినా పారిపోవాలని అనిపించింది, అయినా ఇంత చీకట్లో ఎక్కడకు వెళ్ళగలవు అంటూ అంతరాత్మ ఘోషించింది. ఎలాగో ధైర్యాన్ని చేజిక్కించుకుంటూ ఆ రాత్రికి ఓపిక పట్టేను.

Tel: "TWINBIRDS" Phone : 818

P.V.S. KNITTINGS TRADE MARK TIRUPUR

Regd : No. 258559
Use Always our
P. V. S. "TWINBIRDS" (R)
AND
"Tower Knitting Mills"
Banians.
MFGR'S
P. V. S. KNITTINGS
16/12, AZAD ST., : : TIRUPUR-1.

నాన్న! పిన్ని ఇంట్లో లేదు. ఎక్కడికో వెళ్ళి పోయింది.

అత! పద ఎక్కడికి వెళ్ళిందో చూద్దాం. ఎక్కడికీ వెళ్ళదు లోపలవుండి వుంటుంది అంటూ లోపలికి వెళ్ళేడు విజయ భర్త.

గది అంతా ఖాళీగా వుంది. ఎంతో అందంగా వున్న గది ఎన్నిరోజులనుంచో చెత్త పెట్టినట్లు గది అంతా వెల వెల బోతున్నది. ఎదురుగుండా గాలికి రెపరెపలాడుతున్న కాగితం కిటికీమీద కనిపించింది. రాత్రి జరిగిన సంఘటన వసంతకు తెలిసే ఈపని చేసిందని లెటర్ చదవటం ప్రారంభించేడు.

అక్కా! నానుంచి రాత్రి జరిగిన సంభాషణవిన్నాను. మీ సంసారం అలా చిన్నా, భిన్నం అవుతుందని వూహించలేదు. కాని నేను ఏ అపరాధం చెయ్యలేదు. నామీద లేనిపోని అనుమానాలు పెట్టుకున్న లోకం గుడ్డిది. చివరకు నువ్వు కూడా నామీద నింద వేసేవు. నేను చేసిన తప్పేమిటో నాకు అంతూ చిక్కలేదు అందరితో సోషల్‌గా మాట్లాడడమే ఒక తప్పుగా భావించేరు. ప్రాణంకన్న మిన్నగా నిన్ను చూచుకున్నాను. నాకు తోడుదొరికినందుకు ఎంతగానో గర్వపడ్డాను. కానీ ఇటువంటి అపనిందలు పడవలసి వస్తుందని కలలో కూడా వూహించలేదు. అందుకే నేను ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతున్నట్లు కూడా చెప్పలేక పోయాను. పెద్ద వాళ్ళ దెబ్బలాటలు చిన్న వాళ్ళకు ఏం తెలుస్తాయిలే లతను ఏమీ అనకు ఇకమీదట ఎప్పుడూ మీ యింటి ఛాయలకే రానక్కా! లతను ఏడిపించకు బావగారికి నా కృతజ్ఞతా పూర్వకంగా నమస్కారములు అందజేయి నన్ను క్షమిస్తావని ఆశిస్తున్నాను, వచ్చే జన్మలోనైనా నీ ఋణం తీర్చుకుంటాను.

నిర్భాగ్యపు జీవి
వసంత.

ప్రభాకర్ కళ్ళు ఒక్కసారి చెమర్చేయి. నిట్టూర్పు విడుస్తూ ఆ వుత్తరాన్ని అక్కడే తునకలుచేసి కిటికి ద్వారా పడేసేడు. లతను ఎత్తుకొని లోపలికి వెళ్ళి పోయేడు.

అప్పటికి మంచు కొంచెం కొంచెంగా తగ్గింది, వెలుగు కిరణాలు కనబడుతున్నాయి. దూరాన్న మంచులో కప్పుకుపోయిన ఇళ్లు కనబడుతున్నాయి. పాపం విజయకి ఇంకా నామీద కోపం తగ్గలేనట్లున్నది. లత యింకా అలా ఏడుస్తూనే వుంది. జరిగిన సంఘటన ఒక్కసారిగా మనస్సుకు జ్ఞాపకం రాగానే గుండె బరువు ఎక్కినట్లు అయింది. కంటినీరు తుడుచుకొని తలుపులు మూసి లోపలకు పోయింది వసంత.

(26వ పేజి తరువాయి)

'నిజంగానా'! మరి పిల్లలు జిల్లలు లేరుగా! బీచ్‌రోడ్ మీదుగా కారు స్పీడ్‌గా దూసుకుపోతుంది. అంత స్పీడ్‌గా మీరు డ్రైవ్ చేస్తే నాకు భయము వేస్తుందండీ? నేనుంటుండగా నీకేం భయం గీతా! జనసంచారం లేని జాగాలో ఏక్సిడెంట్ జరగదులే. స్టీరింగ్ మీద నుంచి ఒక చెయ్యితీసి గీతను మరికొంచ దగ్గరగా కూచో బెట్టుకున్నాడు రవికాంత్.

జీవితంలో ఎన్నో తియ్యని కలలు కన్నాను రవికాంత్! కలలు కలలుగా మారిపోయాయి. కథలుగా జరిగి పోతున్నాయి. నాలో సుఖం ఎంతమాత్రం లేకుండా పోయింది. నీలాంటి అదృష్టవంతురాలికి సుఖం కేంలోటు— గీతా! మీకు తెలియదు రవికాంత్! నేను తల్లిని కాలేక పోతున్నాను, అదే నా దుఃఖానికి కారణము.

ఫరవాలేదు గీతా నువ్వు తప్పకుండా తల్లివి కాగలుగుతావ్. ఏమో రవికాంత్.

అలా క్లబ్‌కి వెళ్దాం ఏదో, మనసుకి కాస్త శాంతి కలుగుతుంది. క్లబ్ అనగానే గీతకు ఎక్కడ లేని ఆనందం కలిగింది. ఆమె చాలా సినిమాలలో క్లబ్‌లను చూసింది, పుస్తకాలలో కూడా చదివింది; గాని కళ్ళార చూచుట ఇదే మొదలు.

'హలో సార్!' ఇవాళ ఇలామీ ఆవిడ్ని కూడా తీసుకొచ్చేశారు! వారి ఇరువురిని స్వాగతంచేస్తూ, షీలా డాన్సిం గదిలోకి తోడ్చుకొని పోయింది. గీత ఒక్కసారి ఆశ్చర్యపోయింది. తన కళ్ళను తానే నమ్మలేక పోయింది. అక్కడ చూసిన దృశ్యం నిజమో, కలో తెలుసుకోలేక పోయింది. అదిగో చూడు గీతా! నీ రాజా ఆ మంజులతో ఎలా మత్తుగా ప్రవర్తిస్తున్నాడో! మైకంలో ఉన్న రాజాని, షీలా తన బాహువులలో బంధించి వుంది. గీత మూర్ఛపోతోందని అనుకున్నాడు. ఇక వెళదాం పద రవికాంత్! నిన్ను ఈ దృశ్యం చూపించి చాలా తప్పు పరిచేశాను గీతా! ఇందులో తప్పే ముంది! అనుకోకుండా ఒచ్చేం; అనుకోకుండా పోదాం!

ఇంటికి చేరుకునే సరికి రాత్రి 11 గం॥ అయింది. భోజనం చేసి నిద్రపోయింది గీత. ఏమండీ! ఇంకానిద్ర వేవరా! త్వరగా లేవండీ! వేరే గదిలో పడుకున్న భర్తని లేపింది గీత. ఉండు గీత కాస్త కొంచెం సేపు పడుకో నియ్యి. రాత్రి చాలా లేట్‌గా వచ్చాను. పాపం! చాలా పనులుండేవి గావల! ఓను గీత చాలా...నవ్వింది మీ వాలకం చూస్తే నవ్వొస్తుందండి. అ కళ్ళు రెండు చాలా లోతుకు ద్దూరేయ్. చాలా బలహీనంగా ఉన్నారే?

(తరువాయి 44వ పేజీలో)